క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ కేకే రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ భగత్‌సింగ్ నగర్, జైపురికాలనీ, మన్సూరాబాద్, ఇందిరానగర్ ఫీడర్ల పరిధిలోని కాలనీలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, 11కేవీ హైకోర్టుకాలనీ ఫీడర్ పరిధిలోని కాలనీలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, 11కేవీ స్టేడియం, హనుమాన్‌నగర్, శ్రీనివాసకాలనీ ఫీడర్ల పరిధిలోని ప్రాంతాలలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు రామకృష్ణ తెలిపారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించగలరని కోరారు.

ఆర్థికసాయం



బాధితుడిని పరామర్శిస్తున్న రాఘవేందర్‌రెడ్డి

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్‌కు చెందిన మనోహర్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న మహేశ్వరం నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి ఆదివారం బాధితుడి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం వైద్యఖర్చుల కోసం రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అతను కోలుకునేవరకు అండగా ఉంటామని బరోసానిచ్చారు. కార్యక్రమంలో రాకేశ్, వినోద్ నాయక్, మధు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



బాధిత కుటుంబ సభ్యులకు నగదు అందిస్తున్న నాయకులు

కందుకూరు: మండల పరిధిలోని ఆకులమైలారం గ్రామానికి చెందిన అల్లం వీరేశ్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆస్పత్రిలో చాలా ఖర్చు చేయాల్సి వచ్చింది. దీంతో అనారోగ్యంతో బాధపడుతున్న తమ తోటి గ్రామస్తుడికి ఆర్థికసాయం అందించి మేమున్నామంటూ గ్రామస్తులు చేయూతనందించారు. పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్‌తో పాటు మున్నూరుకాపు సంఘం సభ్యులు అందరూ కలిసి రూ.1.65లక్షల నగదును జమ చేశారు. ఆదివారం వీరేశ్ కుటుంబీకులకు ఆ నగదును అందించి మేము మీ వెంట అండగా ఉన్నామంటూ మనోధైర్యాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు



ముగింపు శిబిరంలో డీఐ శ్రీనివాస్

హుడాకాంప్లెక్స్: వేసవి సెలవులను చిన్నారులు సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమని హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. అనంతరం ఆయా పోటీల్లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు మెడల్స్ అందజేశారు. స్కేటింగ్, స్విమ్మింగ్, అథ్లెటిక్స్ కోచ్‌లు యాదయ్య, సైదులు, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం

వనస్థలిపురం: చదువులు, క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రతిభా పురస్కారాలు అందించడం అభినందనీయమని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో–కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. వనస్థలిపురంలోని వాసవి కన్యకా పరమేశ్వరి కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం రాత్రి ఆల్ ఈజ్ వెల్ ఫౌండేషన్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థల ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, డ్యాన్స్, మ్యూజిక్, ఆర్ట్స్, కరాటే, కిక్ బాక్సింగ్, చెస్, యోగా, స్పోర్ట్స్‌ల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు.

ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు కలేనా?

- తహసీల్దార్ కార్యాలయం మార్పుపై అభ్యంతరాలు
- ఎనిమిదేళ్లుగా రేకుల షెడ్డులోనే బాలాపూర్ ఠాణా
- పట్టించుకోని అధికారులు



రేకుల గదిలో కొనసాగుతున్న బాలాపూర్ పోలీస్‌స్టేషన్

పహాడీషరీఫ్: నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యమే ప్రధాన ఎజెండాగా చేపట్టిన మండలాల పునర్విభజన అంశం జిల్లాలో ఆశయాన్ని అందుకోలేని పరిస్థితి నెలకొంది. 2016 అక్టోబర్‌లో దసరా రోజున అప్పటి ప్రభుత్వం పునర్విభజన ప్రక్రియలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నూతన జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, నూతన మండలాలను ప్రారంభించింది. అప్పటికప్పుడు కొత్తగా భవనాలు నిర్మించలేని స్థితిలో తాత్కాలికంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలతో పాటు గత్యంతరం లేని చోట ప్రైవేట్ భవనాలలో అదే రోజున రోజు వారి కార్యకలాపాలు ప్రారంభింపచేశారు. క్రమేణా చాలా వరకు కలెక్టర్, ఆర్డీవో కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించారు. కాని తహసీల్దార్ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించకపోవడంతో కొత్త సమస్య ప్రధానంగా తెర పైకి వచ్చింది. రంగారెడ్డి జిల్లాలో నూతనంగా ఏర్పడ్డ బాలాపూర్ మండల కార్యాలయానికి పూర్తి స్థాయి అనువైన భవనం లేదంటూ వారం రోజుల క్రితం బడంగ్‌పేట్‌లోని పాత మున్సిపాలిటీ భవనంలోకి తహసీల్దార్ కార్యాలయాన్ని తరలించడం తాజాగా చర్చనీయాంశంగా మారింది.

బాలాపూర్ మండలం ఏర్పాటు...

మహేశ్వరం నియోజకవర్గంలో బాలాపూర్ చిన్న గ్రామమే అయినప్పటికీ, బాలాపూర్ గణనాథుడి లడ్డూకి ప్రపంచవ్యాప్త ఖ్యాతి ఉంది. ఈ ప్రాముఖ్యతను గుర్తించి అప్పటి ప్రభుత్వం బాలాపూర్ పేరుతోనే మండలం, పోలీస్ స్టేషన్‌ను నూతనంగా ప్రకటించింది. సరూర్‌నగర్‌గా ఉన్న మండలాన్ని విభజించి బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్లు, జల్‌పల్లి మున్సిపాలిటీని కలిపి బాలాపూర్ మండలంగా ఏర్పాటు చేసింది. 2016లో ఖాళీగా ఉన్న బాలాపూర్ గ్రామ పంచాయతీ భవనంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అదే క్రమంలో పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్‌ను విభజించి సగభాగంతో బాలాపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. స్థానికంగా ప్రభుత్వ భవనాలు లేకపోవడంతో పక్కనే ఉన్న మల్లాపూర్‌లోని రెండు గదులలో ఉన్న వెంకటాపూర్ గ్రామ పంచాయతీ భవనంలో పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించారు.

ఇబ్బందుల్లో సిబ్బంది..

బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటై ఎనిమిదేళ్లు కావస్తున్నా పక్కా భవనం నిర్మించకపోవడంతో ఇరుకు గదుల్లో కార్యాలయ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. కాని ఈ కార్యాలయానికి కొద్ది పాటి సిబ్బంది, కార్యాలయానికి వచ్చే పౌరులు కూడా తక్కువే. దీంతో పోల్చుకుంటే కేవలం రెండు పక్కా గదులతో కూడిన భవనంలో కొనసాగుతున్న బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. పరిస్థితిని గమనించిన అధికారులు దాతల సాయంతో రెండు గదుల చుట్టూ రేకులతో షెడ్డును నిర్మించుకున్నారు. రేకుల వల్ల ఉక్కపోతతో అటు సిబ్బంది, స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు తీవ్ర అసౌకర్యానికే గురవుతున్నారు. తహసీల్దార్ కార్యాలయాన్ని వేరే ప్రాంతానికి తరలించినంత సులువుగా పోలీస్‌స్టేషన్‌ను మరో ప్రాంతానికి మార్చే అవకాశం లేక అందులోనే మగ్గుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని పాలకులు కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్లు సామాన్యుల నుంచి వస్తున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వ అధికారులు స్పందించి కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మిస్తారో, ఇక్కడి నుంచి తరలిస్తారో అయోమయంలో స్థానికులు ఉన్నారు. వారి కలలు కలగా మిగలనుందో రానున్న కాలంలో తేలనుంది.

కొందరికి మోదం...మరి కొందరికి ఖేదం...

బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయం తరలింపు పై స్థానికంగా మిశ్రమ స్పందన వినిపిస్తుంది. బాలాపూర్ పేరుతోనే ఏర్పడిన మండలాన్ని ఈ ప్రాంతంలోనే ఉంచాలని మెజార్టీ ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి కార్యాలయం ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు కార్యాలయాన్ని ఇతర ప్రాంతాలకు తరలించాలన్న డిమాండ్ వినపడలేదు. సిబ్బందికి సౌకర్యంగా లేదంటూ మార్చడం పట్ల బాలాపూర్, మల్లాపూర్, వెంకటాపూర్‌తో పాటు జల్‌పల్లి మున్సిపాలిటీ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. రెండు రోజుల క్రితం ధర్నా సైతం నిర్వహించారు. గతంలో సరూర్‌నగర్ వెళ్లేందుకు అష్టకష్టాలు పడేవారమని, బాలాపూర్‌కు కార్యాలయం రావడంతో ఊరట చెందామని, కాని అది కూడా మున్నాళ్ల ముచ్చటగానే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బాలాపూర్‌లోనే పక్కా భవనం నిర్మించాలి



ఒకప్పుడు సరూర్‌నగర్‌లో ఉన్న తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లేందుకు జల్‌పల్లి మున్సిపాలిటీ ప్రజలు ఎంతో ఇబ్బంది పడేవారు. బాలాపూర్‌లో ఏర్పాటయ్యాక ఇబ్బందులు తప్పాయని చెబుతున్నారు. అయితే ఈ కార్యాలయాన్ని బడంగ్‌పేట్‌కు తరలించడం సమంజసం కాదు. ఇక్కడి నుంచి ఆ కార్యాలయానికి వెళ్లాలంటే రవాణా ఖర్చులతో పాటు ఇబ్బందులు కూడా ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రభుత్వం స్పందించి బాలాపూర్‌లోనే పక్కా భవనం నిర్మించాలి.

–యంజాల జనార్దన్, మాజీ ఎంపీటీసీ, జల్‌పల్లి

పోలీస్‌స్టేషన్‌ను మార్చాలని చూస్తే ఊరుకోం



వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంగా ఉన్న భవనంలోనే 2016లో వార్డు కార్యాలయంగా కౌన్సిలర్ హోదాలో నేను వినియోగించాను. పోలీస్‌స్టేషన్ ఏర్పాటవుతుందంటే ఈ ప్రాంతం నేర రహితంగా మారుతుందన్న ఉద్దేశంతో పోలీస్‌స్టేషన్‌కు అందరం సహకరించాం. చూస్తే తహసీల్దార్ కార్యాలయాన్ని మార్చినట్లే పోలీస్‌స్టేషన్‌ను మార్చాలని చూస్తే ఊరుకునేది లేదు. ఇలాంటి చర్యలు మానేసి ఆర్సీఐ రోడ్డులో పక్కా భవనాలు నిర్మించి లోకల్ పరిపాలన సాగేలా చూడాలి.

– దండు గణేశ్ ముదిరాజ్, మల్లాపూర్, మాజీ కౌన్సిలర్

ఘనంగా హనుమాన్ ఆలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న రాజుగౌడ్, శ్రీనివాస్‌నాయక్, తదితరులు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధి లెనిన్ నగర్‌లో గల హనుమాన్ ఆలయ 7వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ దిండు రాజుగౌడ్, వైస్ చైర్మన్ జెటావత్ శ్రీనివాస్‌నాయక్‌లు కుటుంబ సమేతంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. వేడుకలో ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మణ్‌కుమార్, దినేశ్, దిండు భూపేశ్‌గౌడ్, ప్రభు, యాదయ్య, కో–ఆప్షన్ సభ్యులు జెటావత్ రవినాయక్, భక్తులు పాల్గొన్నారు.

ఈదురుగాలుల బీభత్సం



రాచులూరులో కూలిన చెట్టు

కందుకూరు: మండల పరిధిలోని రాచులూరులో ఆదివారం మధ్యాహ్నం ఈదురుగాలులు వీయడంతో ఇళ్ల ఎదుట, రోడ్ల వెంబడి చాలా చోట్ల ఉన్న చెట్లు నేలకూలాయి. గ్రామంలోని స్థానిక నాయకుడు సదానందగౌడ్ ఇంటి ఎదుట ఉన్న కానుగ చెట్టు ఈదురుగాలుల ధాటికి కూలింది. ఆ సమయంలో చెట్టు కింద అక్కడ నలుగురు కూర్చొని ఉన్నారు. కూలే సమయంలో అప్రమత్తమై పక్కకు జరగడంతో ప్రమాదం తప్పింది.

అన్ని విధాలా ఆదుకుంటాం



పహాడీషరీఫ్: నాలా పెండింగ్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే సబితారెడ్డి

కందుకూరు: మండల పరిధిలోని సార్లరావులపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ముడావత్ బుజ్జి, సేవ్యాల కుమార్తె ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 23న మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సబితారెడ్డి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్ సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ డి చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్‌ముదిరాజ్, మాజీ సర్పంచులు రజితప్రవీణ్‌నాయక్, గోవర్ధన్‌నాయక్, శ్రీరామ్, రాజేష్, భీంనాయక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట: నాలుగు రోజుల క్రితం మహారాష్ట్రలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జిల్లెలగూడ సీతాహోంకు చెందిన శివరాజ్ మధుర్ కుమారుడు శ్రీకర్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదివారం శ్రీకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, ఫ్లోర్‌లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల లావణ్య, బొక్క రాజేందర్‌రెడ్డి, మేకల రవిందర్‌రెడ్డి, సిద్దాల అంజయ్య ఉన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

పహాడీషరీఫ్: కొత్తపేట నబీల్‌కాలనీ 3వ వార్డులో కొనసాగుతున్న ఎస్ఎన్‌డీపీ పనులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి ఆదివారం పర్యవేక్షించారు. కొత్తపేటలోని మర్రిచెట్టు నుంచి 200 మీటర్ల దూరంలో ఉన్న ఎస్ఎన్‌డీపీ నాలాకు అనుసంధానం చేయడంలో కలుగుతున్న ఇబ్బందుల విషయమై అడిగి తెలుసుకున్నారు. నాలా పనులు పూర్తి కాకపోవడంతో ఎదురవుతున్న సమస్యలను స్థానికులు ఆమెకు విన్నవించారు. గుర్రం చెరువు వద్ద తలపెట్టిన ఈ నాలా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. జల్‌పల్లి డీఈ వెంకన్న, అహ్మద్ కసాది,కైసర్ బామ్, పాల్గొన్నారు.



కందుకూరు: సార్లరావులపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సబితారెడ్డి

నేడు మన్సాన్ పల్లికి ఎమ్మెల్యే రాక

మహేశ్వరం: మన్సాన్‌పల్లి చౌరస్తాలో రెస్టారెంట్ ప్రారంభించడానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి సబితారెడ్డి సోమవారం హాజరవుతున్నారని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి



విల్లాల ప్రాజెక్టు వద్ద కోర్టు నోటీస్ బోర్డును పెట్టి మాట్లాడుతున్న బాధితుడు అమర్

చేవెళ్ల: కోర్టు కేసులో ఉన్న భూమిలో అక్రమంగా ఐకాన్ వెస్ట్ సంస్థ(అంకుర) నిర్మిస్తున్న విల్లాల ప్రాజెక్టును వెంటనే నిలిపివేయాలని కోర్టు కేసు వేసిన మార్నేళ్ల వనజ కుమారుడు అమర్ వాపోయాడు. ఆదివారం శంకర్‌పల్లిలోని పత్తేపూర్ గ్రామంలో ఉన్న ఈ వివాదాస్పద భూమి వద్ద బాధితుడు అమర్ విలేకరులతో మాట్లాడారు. శంకర్‌పల్లి మండలంలోని పత్తేపూర్ గ్రామంలో ఉన్న సర్వే నెంబర్లు 21, 23, 24లోని పార్టులో ఉన్న 21 ఎకరాల భూమి వివాదాస్పదంలో ఉందని తెలిపాడు. దీనిపై 2020–22లో రంగారెడ్డి జిల్లా కోర్టులో వారసత్వంగా రావాల్సిన భూమిపై మా అమ్మ వనజ, చిన్నమ్మ స్వరూపలు కేసు వేశారని చెప్పారు. ఈనెల 4వ తేదీన కోర్టు నుంచి ఈ భూమిపై స్టేటస్ కో–ఆర్డర్ వచ్చిందని చూపించాడు. ఈ ఆర్డర్ ప్రకారం ఈ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టడం, అమ్మడం చేయొద్దన్నారు. కానీ ఈ భూమిలో ఐకాన్ వెస్ట్ ప్రాజెక్టు వారు నిర్మించిన ప్లాట్లను అమ్ముతున్నారని ఆరోపించారు. ఈ భూమి కోర్టు కేసులో ఉందని దీనికి సంబంధించిన బోర్డును కూడా ఇక్కడ పెడుతున్నట్లు తెలిపారు. ఈ భూమిలో ఉన్న ప్లాట్లను ప్రజలు ఎవరూ కొని మోసపోవద్దని కోరారు. కోర్టు ఆదేశాల ప్రకారం లీగల్‌గానే వెళ్లి మా వాట భూమిని మేము రాబట్టుకుంటామని చెప్పారు. ఈ విషయంపై ఐకాన్ ప్రాజెక్టు యాజమాన్యాన్ని విలేకరులు వివరణ కోరగా.. వనజ, స్వరూప అనే వ్యక్తులు తమ సంస్థను బదనాం చేస్తున్నారని, కోర్టు నుంచి ఎలాంటి ఆర్డర్‌లు వారికి లేదన్నారు. తమ ప్రాజెక్టుకు వచ్చే కస్టమర్లను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఏదైనా ఉంటే కోర్టు ద్వారానే తేల్చుకుంటామని ఇలా సంస్థ ప్రతిష్టను బదనాం చేయటం సరైందికాదన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులు అందిస్తున్న నాయకులు

కందుకూరు: మండల పరిధిలోని నేదునూరులో ఎన్‌సీఎల్ పేరుతో 7వ సీజన్ క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహించారు. పోటీల ముగింపు సందర్భంగా ఆదివారం నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు వైస్ ఎంపీపీ శమంతప్రభాకర్‌రెడ్డి కప్పుతో పాటు రూ.20 వేల నగదు అందించారు. టీం సభ్యులందరికీ టీషర్టులు పంపిణీ చేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు నిర్వాహకులు రూ.10 వేలు అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల కో–ఆర్డినేటర్ ఎండీ అఫ్జల్‌బేగ్, నాయకులు జి.ప్రభాకర్‌రెడ్డి, సోమరాజు వెంకటేశ్, రాకేశ్‌గౌడ్, రాములుగౌడ్, నిజాముద్దీన్, సద్దాం, సల్మాన్, అవైస్, రాజవర్ధన్‌రెడ్డి, నాగరాజు, ప్రశాంత్, రాజేశ్, శివ, చంటి పాల్గొన్నారు.

కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి

ఎల్‌బీనగర్: కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని గాంధీనగర్‌లో కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ, ప్రణాళికాబద్ధంగా కాలనీని అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు నరసింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆరిఫ్, కోశాధికారి లక్ష్మీనారాయణ, సలహాదారులు ప్రభాకర్‌రావు, రాంచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మైసమ్మ బోనాలు



బోనాల ఊరేగింపు

షాబాద్: మండల పరిధిలోని మన్మర్రి గ్రామంలో బొడ్రాయి ఉత్సవాలు, మైసమ్మ బోనాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, యువకుల కేరింతలతో మైసమ్మ బోనాల ఊరేగింపు కనుల పండువగా సాగింది. గ్రామస్తులు బోనాల ఊరేగింపుతో ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచే ఆలయం వద్ద భక్తులు పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంతం జ్ఞానాన్ని అందిస్తుంది

ప్రబోధ సేవా సమితి జ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యుడు నాగ్యనాయక్



ప్రచారం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

షాద్‌నగర్: త్రైత సిద్ధాంతం మానవాళికి కావాల్సిన జ్ఞానాన్ని అందిస్తుందని ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబ్‌నగర్ కమిటీ సభ్యుడు నాగ్య నాయక్ అన్నారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చించోడ్ గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీతపై జ్ఞానవేదిక జిల్లా వేదిక సమితీ సభ్యులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో ఏ మత మూలగ్రంథం అయినా మనిషి మోక్షంవైపు పోవు మార్గాన్ని బోధిస్తుందన్నారు. ఆ గ్రంథముల సారమంతా త్రైత సిద్ధాంతంపైనే ఆధారపడి ఉంటుందన్నారు. త్రైత సిద్ధాంతం మతాతీత జ్ఞానాన్ని, సర్వమానవాళికి అవసరమైన ఆధ్యాత్మిక సంపదను అందిస్తుందన్నారు. మానవుడి ఆత్మల గురించి తెలుసుకోవడం ద్వారా మధ్యాత్మ ఆరాధనతో ధర్మ స్థాపన జరుగుతుందన్నారు. ఇదే త్రైత సిద్ధాంత ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో జ్ఞాన వేదిక సభ్యులు శ్రీనివాసులు, కిషోర్, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటేష్, తిరుపతయ్య, కృష్ణయ్య, బుచ్చిలింగం,అమ్ములు, యాదయ్య, శ్రీనివాసులు, సావిత్రమ్మ, ఉదయ్‌కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



షాద్‌నగర్‌రూరల్: సమ్మేళనంలో మొగిలిగిద్ద జెడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు

షాబాద్: షాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1987–1988లో పదో తరగతి చదివిన విద్యార్థులు మండల కేంద్రంలోని అన్‌మోల్ గార్డెన్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు వి ద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు వీరాస్వామి గౌడ్, లింగం, యాదగిరిచారి తదితరులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు కుమ్మరి యాదగిరి, కమ్మరి శ్రీను, పెంటయ్య, మల్లేశ్, కోళ్ల యాదయ్య, బస్వరాజ్‌గౌడ్, రఘుపతిరెడ్డి, తదితరులు ఉన్నారు.

మొయినాబాద్: మండల పరిధిలోని కనకమామిడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2003–04 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం మొయినాబాద్‌లోని ఓ ఫాంహౌస్ లో సమ్మేళనం నిర్వహించారు. అందరూ ఒక్క చోట కలిసి నాటి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నా రు. తమకు విద్యాబు ద్ధులు నేర్పించిన ఉపాధ్యాయుడు వసంత కిష్టప్ప ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కె.శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు చంద్రశేఖర్, మహేందర్, అశోక్‌గౌడ్, పాషా, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, ఉపేందర్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, భాస్కరరావు, విక్రమ్, శేఖర్, సుదర్శన్‌రెడ్డి, సత్యనారాయణ, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మొయినాబాద్: ఉపాధ్యాయులతో విద్యార్థులు

షాద్‌నగర్‌రూరల్: మండల పరిధిలోని మొగిలిగిద్ద జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1988–89వ సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారందరూ చిన్ననాటి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సమ్మేళనానికి పూర్వ విద్యార్థి, సినీనటుడు, నిర్మాత బండ్ల గణేశ్ హాజరై అందరినీ ఎంతో అలరించారు. సినీరంగంలో తన అనుభవాలను మిత్రులతో పంచుకున్నారు. చిన్ననాటి మిత్రులను ఈ వేదికపై కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని బండ్ల గణేష్ అన్నారు. కార్యక్రమంలో ధనలక్ష్మి, శోభారాణి, అనురాధ, మాధవి, శ్రీలత, లక్ష్మీ, యశోద, శ్రీమతి, బదారున్నీసా, తయ్యబున్నీసా, మేఘమాల, అలివేలు, సుజాత, మాధవీలత, జమీల్, మల్లేశ్, రవీందర్‌రెడ్డి, శివలింగం, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, నరేందర్, మల్లేష్, బాలయ్య, ఫణికుమార్, శ్రీను, నర్సింలు, పుల్లయ్య, ఆనంద్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.